**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 5, 2018.**

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్కా గృహం నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా శాశ్వత గృహాలు నిర్మాణం చేపట్టారని కాకినాడ సిటీ ఎంఎల్ఏ వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారంనాడు రెండవ విడత ఎన్‌టిఆర్ నూతన గృహ ప్రవేశాలు కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో 173 మంది లబ్దిదారులు నిర్మించుకున్న గృహాలను శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్‌నగర్, రేచర్లపేటలోని కలరాపాకలు, పర్లోవపేట, నూకాలమ్మమాన్యంప్రాంతాలలో గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాకలలో నివశిస్తున్న ప్రతీ పేదవాడికి శాశ్వత గృహాలు నిర్మించాలనే లక్ష్యంతో ఎన్‌టిఆర్ పథకం ద్వారా గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, డిప్యూటీ మేయర్ ఎం.సత్తిబాబు, కాకినాడ మున్సిపల్ కమీషనర్ శివపార్వతి, హౌసింగ్ డిఇఇ కెవివి సత్యనరాయణ, ఎఇలు కె.వి.భాస్కరరావు, ఎస్.రామకృష్ణ, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )